# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా

శుక్రవారం,11 అక్టోబర్ 2024 | 8 పేజీలు


## అక్రమ మార్గంలో కలప తరలింపు



**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్:** జీడిమామిడి కలప తరలించేందుకు పర్మిషన్ అవసరమైన వాటిని పరిశీలించకుండా కలప ట్రాక్టర్లనుఅటవీశాఖ అధికారు లు వదిలేస్తున్నారనివిమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తెలంగాణ ప్రాంతం నుంచి ఆంధ్ర రాష్ట్రంలోకి జీడి మామిడి కలపను నిత్యం రాత్రి పగలు తేడా లేకుండా అక్రమార్కులు తరలిస్తున్నారు. ఒక రాష్ట్రంలోని జీడి మామిడి కలప మరో రాష్ట్రం లోకి తరలించాలంటే అటవీశాఖ అధికారుల పర్మిషన్ తప్పనిసరి. అంతర్ రాష్ట్రాలకు వచ్చే కలపకు ఏ అధికారులు పర్మిషన్ ఇస్తున్నారోకాని వందలతో టన్నులు కలప ఆంధ్ర రాష్ట్రంలోకి తరలిస్తున్నారు. అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్‌ల వద్ద కొద్దో గొప్పో ముట్ట చెప్పటం ఆనవాయితీగా ఉన్నట్లు పలువురు కలప రవాణా దారులు పేర్కొంటున్నారు. ట్రాక్టర్ పాసింగ్ ఇచ్చేటప్పుడు వందల్లో తీసుకుని రైతు బేరన్ వద్దకు చేరినతర్వాత అక్రమంగా వేలల్లో వసూలు చేస్తున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా అక్రమం చాటున జీడి మామిడి

- తరువాయి 2లో..

### హామీలన్నీ

## నెరవేరుస్తున్న ప్రభుత్వం





**- మంత్రి కొలుసు పార్థసారథి**

**నూజివీడు,మేజర్‌న్యూస్:** ప్రజలు తమకు అందించిన అఖండ విజయాన్ని బాధ్యతగా స్వీకరించి పేదప్రజలసంక్షేమానికి,రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తామని రాష్ట్రగృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రికొలుసు పార్థసారథి చెప్పారు.నూజివీడు మండలంలో పల్లెర్లమూడి రామాలయం నుండి శోభనాపురం గ్రామానికి రూ 4లక్షలతో సి,సి, రోడ్డు నిర్మాణ పనులుకు గురువారం సాయంత్రం మంత్రి శంఖుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి మాట్లాడుతూ ప్రజలు తమపై నమ్మకం ఉంచి అందించిన విజయాన్ని బాధ్యతగా భావిస్తున్నామన్నారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పాలన అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయడు కృతనిశ్చయంతో ఉన్నారన్నారు. ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన వెంటనే 5ప్రధాన అంశాలపై చంద్రబాబునాయుడు సంతకాలు చేశారని, వాటిని పూర్తిస్థాయిలో నెరవేరుస్తున్నారన్నారు. 16,700 పోస్టులలో డీఎస్సీకి నోటిఫికేషన్ ఇచ్చారని,పేదలకు పెన్షన్‌ను 3వేలనుండి4వేల రూపాయలకు పెంచడమే కాక 3 నెలల బకాయిలను కూడా జులై, 1వ తేదీనే

- తరువాయి 2లో..

### ప్రక్షాళన దిశగా

## ఏలూరు ప్రభుత్వాసుపత్రి

- సామాన్య ప్రజలకు మెరుగైన వైద్యం అందించే లక్ష్యంగా పనిచేయాలి
- సెక్యూరిటీ సిబ్బంది దురుసుగా ప్రవర్తిస్తే చర్యలు
- పెన్షన్ కన్వర్షన్ కోసం ప్రతి బుధ, శనివారలల్లో సదరమ్ సర్టిఫికెట్లు జారీ






**ఏలూరు,మేజర్‌న్యూస్:** సామాన్య ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మెరుగైన వైద్యం అందించే దిశగా వైద్యులు,సిబ్బంది,వైద్య అధికారులు సిబ్బంది చిత్తశుద్ధి,అంకిత భావంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆదేశించారు. గురువారం సాయంత్రం ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలపై, తీసుకోవలసిన చర్యలపై డిఎంహెచ్ వో, డిసిహెచ్ఎస్,జిజిహెచ్ సూపరింటెండెంట్ ,తదితరులతోజిల్లాకలెక్టర్ ప్రతిఅంశంపై సుదీర్ఘంగా సమీక్షిస్తూ దిశా నిర్దేశం చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి వచ్చే ప్రతిరోగివారు సంతృప్తి చెందేలా మెరుగైన వైద్యం అందించాలన్నారు.దివ్యాంగుల పెన్షన్ మార్పుకు సంబంధించివారి సౌలభ్యం కోసం ప్రతి బుధవారం ,శనివారం లల్లో సదరం ధృవీకరణ సర్టిఫికెట్ల జారీ

- తరువాయి 2లో..

### విద్యుత్ శాఖ తనిఖీల్లో

## రూ 9.68 లక్షలు జరిమానాలు



**ముదినేపల్లి,మేజర్‌న్యూస్ :** ముదినేపల్లి మండలంలో విద్యుత్ శాఖ 42 బృందాలుగా ఏర్పడి 248 మీటర్ల సర్వీసులను పరిశీలించి .సర్వీస్‌మీటర్లుఅదనపులోడుమొత్తానికి రూ9.68లక్షలు జరిమానాలు విధించినట్లు ఎలక్ట్రికల్ ఏఇబి పూర్ణచంద్రరావు తెలిపారు.ముదినేపల్లి మండలంలో పలు గ్రామాల్లోని గృహాల మీటర్లు , ఆక్వా చెరువులపై ఇచ్చిన కనెక్షన్లు , వాణిజ్య సముదాయాల్లో విజిలెన్స్ ఈఈ సిహెచ్ వాసు ఆధ్వర్యంలో ఈ తనిఖీలు నిర్వహించారు. విద్యుత్ చౌర్యం చేసినవారికి రూ10 వేలుతో 9.78 లక్షల జరిమానాలు విధించినట్లు వివరించారు. విద్యుత్ చౌర్యానికి పాల్పడితే చట్టబద్దమైన చర్యలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గుడివాడ ఈ ఈ జిబి శ్రీనివాసరావు ,గుడివాడ రూరల్ ఏడిఈ పి.కిరణ్‌బాబు ఇతర ఏడిఇలు, ఏఇఇలు,సిబ్బంది పాల్గొన్నారు.



## వరద ప్రాంత రైతులకు రుణాల రీ షెడ్యూల్

- 2 సంవత్సరాల వరకు చెల్లింపులు పొడిగించుకునే అవకాశం

**భీమవరం,మేజర్‌న్యూస్:** పశ్చిమగోదావరి జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, సంభవించిన వరదలకు పంటలు దెబ్బతిన్న రైతులు వారు తీసుకున్న పంట రుణాలు రెండు సంవత్సరాల వరకు రీ షెడ్యూల్ చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. రైతులు తీసుకున్న పంట రుణాలు తిరిగి చెల్లింపు మారిటోరియం (తాత్కాలిక నిషేధం)తో కలిపి రెండు సంవత్సరాల వరకు పొడిగింపు చేసుకునే అవకాశం ఉందని కలెక్టర్ వివరించారు. ఈ విధంగా చేసుకుంటే రైతుల నుండి

- తరువాయి 2లో..

## రతన్ టాటా మృతి భారతావనికి తీరని లోటు

**- ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్**



**దిల్లీ/ఏలూరు,సూర్య బ్యూరో :** పద్మ విభూషణ్, 'టాటా సన్స్' చైర్మన్ రతన్ నావల్ టాటా నిష్క్రమణ యావత్ భారత జాతికి తీరని లోటని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ దిల్లీ నుంచి గురువారం ఒకప్రకటనలో తెలిపారు. రతన్ టాటా అత్యంత ప్రభావశీలుడైన పారిశ్రామిక వేత్తని, నిరాడంబరం, నిబద్ధత, నిజాయితీ,విలువలకు కట్టుబడిన మహోన్నతమైన వ్యక్తి అని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కొనియాడారు. దాతృత్వంలోనూ తనదైన ముద్ర వేసుకున్న రతన్ టాటా భారతావని ముద్దుబిడ్డగా ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసుకున్నారని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు.ప్రపంచ వ్యాప్తంగా వంద దేశాల్లో పరిశ్రమలు స్థాపించి.. వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరింపజేసి, విజయవంతంగా నడిపించిన అనితర సాధ్యుడు రతన్ టాటాఅని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కీర్తించారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు రతన్ టాటా ఆదర్శంగా నిలిచారని, పారిశ్రామిక దిగ్గజం తిరిగి రాని లోకాలకు చేరుకోవడంతో తనను కలిచి వేసిందన్నారు. రతన్ టాటా సంతాపం తెలిపే కార్యక్రమంలో స్థానిక ఎంపీ కార్యాలయం సిబ్బంది,భాజపా జిల్లా అధ్యక్షుడు విక్రమ్ కిశోర్, కూటమి నాయకులు నందిగం సీతారామ తిలక్, జేష్ఠ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు .

# రూరల్ ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఏలూరు పట్టణం రూరల్ ఆటో కార్మికులకు,హనుమాన్ జంక్షన్ అప్పన్నవీడు ఆటో కార్మికులకు మధ్య వచ్చిన ట్రాన్స్పోర్ట్ వివాదాన్ని పరిష్కరించాలని కోరుతూ ఏలూరు పాత బస్టాండ్ వద్ద నుండి ఆటోలతో భారీ ప్రదర్శనగా బయలుదేరి కలెక్టర్ వారికి ఎస్పీ వారికి విజ్ఞాప పత్రం సమర్పించారు. కలెక్టెడ్ వద్ద ఆటో కార్మిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ధర్నా చేపట్టడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని వుద్దేశించి ఏలూరు పట్టణం రూరల్ గుర్తింపు సంఘం అధ్యక్షులు లీలా కృష్ణ ,గౌరవ అధ్యక్షులు గూడవల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ రమారమిగా ఏలూరు పట్టణం రూరల్ ఆటో కార్మికులు 5వేల మంది తన జీవన ఉపాధి కోసం పని చేసుకుంటున్నారు.

హనుమాన్ జంక్షన్ అప్పన్నవీడు నుండి ఏలూరు వచ్చే ఆటో ట్రాన్స్పోర్ట్ కార్మికులకు, ఏలూరు నగరంలో మెయిన్ బజార్, కర్ర వంతెన, బిర్లబావన్ సెంటర్,రైతు బజార్, వసంత మహాల్, ఫైర్ స్టేషన్, జూట్ మిల్,కొత్త బస్టాండ్ మీదుగా వారికి ట్రాన్స్పోర్ట్ సౌకర్యం సక్రమంగా కల్పించినటువంటి పరిస్థితి ఏలూరు నగర ఆటో కార్మికులకు ఉన్నదని తెలియజేసినారు.ఏలూరు ఆటోకార్మికులపైదుశ్చర్యలకు పాల్పడుతున్నారు.

ఐఎఫ్‌టియు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి బద్దా వెంకట్రావు మాట్లాడుతూ పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ రంగంలో పనిచేస్తున్న



కార్మికుల మధ్య అనేకసార్లు వివాదాలు వస్తూ పోతూఉంటాయి. వివాదాల పరిష్కార మార్గంగాకార్మిక సంఘాలు ప్రయత్నం చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో యూనియన్ సెక్రెటరీ కే బాబురావు, వైస్ ప్రెసిడెంట్ ఈ శివరామకృష్ణ, జాయింట్ సెక్రటరీ సీతారాం, కోశాధికారి బురిడీ అప్పారావు, కమిటీ సభ్యులు చంటి, నవీన్, పండు, తారక్, నాయుడు, వెంకన్న, సూరిబాబు,అధిక సంఖ్యలో ఆటో కార్మికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .

## విజయభేతాళస్వామి తీర్థం వైభవంగా నిర్వహించేందుకు

# ఉత్సవ కమిటి సహకరించాలి- కొత్తపేట డి.ఎస్.పి గోవిందరావు

**అంబాజీపేట, మేజర్‌న్యూస్ :** శరన్నవరాత్రులను పురస్కరించుకుని ఈనెల 16న అంబాజీపేటలో నిర్వహించే విజయ భేతాళ వాహన ఉత్సవంలో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలకు, రికార్డింగ్ డాన్సులకు ఎట్టి పరిస్థితుల్లో తావు లేదని, విజయ భేతాళ స్వామి తీర్థం వైభవంగా నిర్వహించేందుకు వాహన నిర్వాహకులు సహకరించాలని కొత్తపేట డి.ఎస్.పి. వై.గోవిందరావు ఉత్సవ కమిటీకి సూచించారు. గురువారం స్థానిక పెద్ద వీధిలో ఉన్న ఏవీఆర్ గ్రాండ్ మినీ ఏసీ కల్యాణ మండపంలో పి.గన్నవరం సిఐ ఆర్ భీమరాజు అధ్యక్షతన ఉత్సవ కమిటీ తో సమావేశం జరిగింది ముఖ్య అతిథిగా పాల్గొన్న డి.ఎస్.పి. గోవిందరావు మాట్లాడుతూ వాహన నిర్వాహకులు తమ తమ వాహనాలను సక్రమంగా తీసుకుని రావాలని, వాహనాల వివరాలు ఇవ్వాలన్నారు.వాహనాలను నడిపే డ్రైవర్లకు తప్పకుండా లైసెన్సులు ఉండాలన్నారు.ప్రతివాహనం నుండి నలుగురు కమిటీ సభ్యుల పేర్లను ఇవ్వాలని, వాహనాల వద్ద ఉండే వాలంటీర్లకు ప్రత్యేక డ్రెస్ కోడ్ ఉండాలని సూచించారు. ముఖ్యంగా సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలకు, రికార్డింగ్ డాన్సులకు ఎట్టి పరిస్థితుల్లో తావు లేదని డి.ఎస్.పి. హెచ్చరించారు. కొంతమంది యువకులు మద్యం సేవించి, మోటారు సైకిళ్ళ పొగగొట్టాలు (సైలెన్సర్లు) తీసివేసి వాహనాలు వేగంగా,నిర్లక్ష్యంగా నడుపుతున్నారని, దీనివల్ల తీర్థానికి వచ్చే మహిళలు భయభ్రాంతులకు గురవుతున్నారన్నారు. అటువంటి కార్యకలాపాలు



నిర్వహిస్తున్న యువకులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. శ్రీ శెట్టిబలిజ అభ్యుదయ సంక్షేమ సంఘ అధ్యక్షులు దొమ్మేటి రామారావు మాట్లాడుతూ ఉత్సవాన్ని సాంప్రదాయంగా నిర్వహిస్తామని, ఇప్పటికే తమ పాలేలలో ఉన్న ఆయా వాహనాల కమిటీలతో చర్చించామన్నారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు శీలం సత్య అర్జున మోహన్‌రావు మాట్లాడుతూ గత 58 ఏళ్లుగా భేతాళ ఉత్సవాన్ని ఎంతో సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్నామని, ఈ సంవత్సరం కూడా పూర్తి సాంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో స్థానిక ఎస్సై కె.చిరంజీవి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రక్షాళన దిశగా

# ఏలూరు ప్రభుత్వాసుపత్రి

మొదటిపేజి తరువాయి

చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముందుగా డిఆర్‌డిఎ కార్యాలయంలో దరఖాస్తు చేసుకుంటే సమయం ,తేదీ తో కూడిన స్లాట్ ఇవ్వడం జరుగుతుందని ఆ మేరకు ఆ రోజుల్లో సదరం సర్టిఫికెట్లు కోసం జిజిహెచ్ లో వైద్యులను సంప్రదించాలన్నారు. జిజిహెచ్ లో వివిధ రక్త పరీక్షల నిర్వహణ, అందుబాటులో ఉన్న మందులు త్రాగునీటి సౌకర్యం, ఇతర వైద్య పరికరాల పనితీరుపై సమగ్రంగా సమీక్షించారు. ప్లేట్లెట్స్ అవసరమైన రోగులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు.ఇందుకు సంబంధించిడిఎంహెచ్‌వో, డిసిహెచ్‌ఎస్, జిజిహెచ్ సూపరింటెండెంట్ జిల్లా రెడ్‌క్రాస్‌తో సమన్వయం చేసుకోవాలన్నారు.ఆసుపత్రికి వచ్చే సామాన్యులకు బయట బహిరంగ మార్కెట్లో మందులు కొనుగోలు చేసుకోవడానికి మందులు చీటీ ఇస్తే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

అవసరమైన మందులకు ఎప్పటికప్పుడు ఇండెంట్ చేయాలని లేదా స్థానికంగా కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఆసుపత్రిలో సురక్షిత తాగునీటిని అందుబాటులో ఉండేలాగా చర్యలు తీసుకోవాలని అవసరమైతే మున్సిపల్, అర్ డబ్ల్యూఎస్ అధికారులతో నీటి నాణ్యత పరీక్షలు చేయించాలని తెలిపారు. ఆసుపత్రి మరుగుదొడ్లలను అందుబాటులో ఉంచాలని ఎక్కడైనా మరమత్తులు ఉంటే అక్కడ సంబంధిత సమాచారాన్ని అతికించాలని అన్నారు .ముఖ్యంగా సామాన్య రోగులపై సెక్యూరిటీ సిబ్బంది దురుసుగా ప్రవర్తిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. వారి అందరికీ కౌన్సిలింగ్ చేసి రోగులకు సహాయ సహకారాలుగా ఉండేలాగా చర్యలు తీసుకోవాలని ,లేనిపక్షంలో తొలగించడానికి వెనుకాడవద్దని తెలిపారు. ఆసుపత్రి లో అందుబాటులో ఉన్న మందులు ,వైద్య పరికరాలు వివరాలను వెంటనే అందజేయాలని ఆదేశించారు. రోగులకు వినియోగించే స్ట్రెచ్చర్లు అందుబాటులో ఉంచడమే కాకుండా రోగులను తరలించడానికి ప్రత్యేకమైన ఏర్పాటు చేయాలని, అవసరమైతే స్వచ్ఛందంగా రోగులకు సేవలు అందించే వాలంటర్ లు సేవలు వినియోగించుకోవాలన్నారు.ఆక్సిజన్ ప్లాంట్ నిర్వహణ, ఆక్సిజన్ సరఫరాపై కలెక్టర్ డిసిహెచ్‌ఎస్ ,ఆసుపత్రి సూపరింటెండెంట్ ఈవిషయంలో సరైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గర్భిణీలకు స్కానింగ్ విషయంలో సరైన స్పందన చూపించని రేడియాలిస్టుపై క్రమకృష్ణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జిల్లా వైద్యఆరోగ్యశాఖఅధికారి డా.ఎస్.శర్మిష్టా, డిసిహెచ్‌ఎస్ డా.పాల్‌సతీష్, జిజిహెచ్ సూపర్ ఇండెంట్ డా. మల్లికార్జున, పలువురు వైద్యాధికారులు పాల్గొన్నారు

## అక్రమ కలప స్వాధీనం



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** రాత్రి సమయంలో ఎటువంటి పర్మిషన్ లేకుండా కలప తరలిస్తున్న టాక్టర్లను పట్టుకుని పోలీస్ స్టేషన్ కు తరలించిన జంగారెడ్డిగూడెం పోలీసులు. పోలీసులు వాటిని స్వాధీనం చేసుకున్నారు. అయితే దీనిపై పూర్తి సమాచారం తెలియవలసింది ఉంది.

## ఆర్టీసీ బస్ ఢీకొని గుర్తు తెలియని వృద్ధురాలు మృతి



**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్:** ఆర్టీసీ బస్టాండ్ గేట్ వద్ద బస్ కింద పడి గుర్తు తెలియని వృద్ధురాలు మృతి చెందింది. మృతురాలు సమీపంలో బిక్షాటన చేస్తున్నట్లు సమాచారం. మీతిమీరిన వేగంతో ఆర్టీసీ బస్ రావడంతో ప్రమాదం జరిగిందని చెబుతున్న స్థానికులు. ప్రమాద స్థలంలో మృతురాలి వివరాలు సేకరిస్తున్న పోలీసులు.

## అక్రమ మార్గంలో కలప తరలింపు

మొదటిపేజి తరువాయి

తోటలు అంతరించిపోతున్నాయి అనేది వాస్తవం అంటున్నారు. పర్మిషన్ లేని కలపకు అపరాధ రుసుములు వసూలు చేస్తే బాగుంటుందని పలువురు సూచిస్తున్నారు. ఉన్నత అధికారులు అక్రమంగా తరలించే జీడి మామిడి కలపపై చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## హామీలన్నీ నెరవేరుస్తున్న ప్రభుత్వం

మొదటిపేజి తరువాయి

అందించారన్నారు. ప్రజలపాలిట శాపంగా మారిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను వెంటనే రద్దు చేశామన్నారు. యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంపొందించే దిశగా నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఏర్పాటుచేస్తామన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం త్వరలో కల్పిస్తామన్నారు. రాష్ట్రంలోని 61 లక్షల మంది వృద్దులు, దివ్యాంగులకు ఒకటవ తేదీనే పెన్షన్ అందిస్తున్నామన్నారు.గత ప్రభుత్వం ఆర్ధిక విధ్వంసం చేసినప్పటికీ ఇచ్చిన ప్రతీహామీనితప్పనిసరిగా నెరవేరుస్తామన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

## వరద ప్రాంత రైతులకు రుణాల రీ షెడ్యూల్

మొదటిపేజి తరువాయి

అదనంగా ఎలాంటి జరిమానా వడ్డీ వసూలు చేయడం జరగదన్నారు. ఈ సౌకర్యం వర్తించాలంటే సంబంధిత పంట రుణము చెల్లించే గడువు దాటిపోయి ఉండకూడదన్నారు.కావున జిల్లాలో పంట రుణాలు తీసుకున్న రైతులు వారికి సంబంధించిన బ్యాంకులను సంప్రదించి వారి పంట రుణాలను రీ షెడ్యూల్ చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు.అలాగే బ్యాంకర్లు కూడా వారిని సంప్రదించిన రైతులకు ఏలాంటి ఇబ్బందులు కలిగించకుండా అన్ని విధాల సహకారం అందించి వారి పంట రుణాలు రీ షెడ్యూల్ అయ్యే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బ్యాంకర్లకు సూచించారు.

# దాతల సాయంతో అన్న క్యాంటీన్




కైకలూరు,మేజర్ న్యూస్: జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా పదవిబాధ్యతలు స్వీకరించినరోజు నుండి శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ ఆదేశాలు మేరకు డొక్కా సీతమ్మ స్ఫూర్తితో కైకలూరు ప్రధాన సెంటర్లో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ అన్నదాతగా నరసింహారాజు కాంట్రాక్టర్ (ఆకివీడు)వారిచే ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించినారు. వారి సహాయంతో సుమారు 400 మంది నిరుపేదలకు అన్నదానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా జనసేన నాయకులు కొల్లి వరప్రసాద్ (బాబీ) తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి పులా రామచంద్రరావు (రాజి) మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ మీద అభిమానంతో ఆయన బాధ్యతలు స్వీకరించిన రోజు నుండి దాతల సహాయంతో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ 114రోజులకు చేరుకోవడం చాల ఆనందంగా ఉందని దాతలు మరొక్కసారి అభినందనలు తెలియజేశారు.ప్రభుత్వం అన్నా క్యాంటీన్ ను అధికారంగా ప్రారంభించేంతవరకు ఇలాగే కొనసాగిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమానికి , కైకలూరు జనసేన నాయకులు, తులసి పూర్ణచంద్రరావు (పూర్ణ) అద్దంకి రమేష్ రాజు, బొక్క వెంకటరావు, పుప్పాల సూర్య ప్రకాష్, జనసేన నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ బాలికా దినోత్సవ వేడుకలు



పెనుగొండ,మేజర్ న్యూస్: ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గురువారం అంతర్జాతీయ బాలికా దినోత్సవ వేడుకలు స్థానిక మేకా వారి వీధిలో నిర్వహించారు.ఐసీడీఎస్ సూపర్ వైజర్ ఎం.విజయ కు మారి హాజరయ్యారు.ఈ సందర్భంగా విజయ కుమారి మాట్లా డుతూ "ప్రస్తుత సమాజంలో స్త్రీలు పురుషులతో పోటీపడి అన్ని రంగాలలో రాణిస్తున్నారన్నారు. బాలికలు సంపూర్ణ ఆరోగ్యం కోసం మంచి పోషక విలువలతో కూడిన పదార్థాలు తీసుకో వాలని సూచించారు.ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ,కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు భగవాన్ సోదరుడు మృతి



నరసాపురం,మేజర్న్యూస్ : సీనియర్ పాత్రికేయు డు, ఆదరణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బొడ్డు కృష్ణ భగవాన్ సోదరుడు శ్రీనివాసరావు (44) అనారోగ్య ంతో గురువారం మృతి చెందారు. ఆయన ఎలక్ట్రీషి యన్గా పనిచేస్తూ, బస్టాండ్ సమీపంలో ఉన్న చిన కనకదుర్గమ్మ ఆలయ అధ్యక్షుడుగా కొనసాగుతూ అనేక సేవా కార్యక్రమాలునిర్వహిస్తున్నారు గురు వారం మాధవాయపాలెం 4 వార్డు వీర తాతయ్య వీధిలోని స్వగృహం నుంచి పొన్నపల్లి స్మశానవాటిక లో అంత్యక్రియలు నిర్వహించారు. భగవాన్ను పట్ట ణానికి చెందిన పలువురు రాజకీయ నాయ కు లు,ప్రజాప్రతినిధులు,ప్రముఖులు పరామర్శించారు.

## అగ్ని బాధితులను పరామర్శించిన గుడాల



పాలకొల్లు,మేజర్ న్యూస్: మండలంలో పెద్ద మామిడి పల్లి గ్రామానికి చెందిన ఘటోత్కచుడు ఇళ్ళు షాట్ సర్క్యూ ట్ కావడంతో ప్రమాదాన్ని తెలుసుకొని పాలకొల్లు వైసీపీ ఇన్చార్జ్. గుడాల గోపి వారి ఇంటికి వెళ్లి పరిస్థితిని పరిశీలించివారి కుటుంబాన్ని పరామర్శించారు, అనంతరం ఉన్నత అధికారులతో మాట్లాడి వెంటనే ప్రభుత్వం నుండి రావలసిన సహాయం త్వరితగతిన అందించాలి, అని కోరి నష్టపోయిన బాధితులకు కొంత ఆర్థిక సహాయం అందించి భరోసా కల్పించారు

ఈ కార్యక్రమంలోమాజీ డీసీఎంఎస్ చెర్మన్ యడ్ల తాతజీ ,జిల్లా యూత్ అధ్యక్షులు విన్నన్నాబు గౌరవ అధ్యక్షులు మైఖేల్ రాజు ,జిల్లా యూత్ సెక్రెటరీ దేవ రాజేష్, గ్రామ సర్పంచ్ వేండ్ర లక్ష్మి కుమారి , ఉప సర్పంచ్ వేండ్ర గోపి , మాజీ ఉప సర్పంచ్ చెల్లింకల సత్యనారాయణ, బండి దుర్గ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జెడ్పి చైర్ పర్సన్తో డిపిఓ,డ్వామ పిడి భేటీ





ఏలూరు,మేజర్ న్యూస్: నూతనంగా జిల్లా పంచాయతీ అధికారిగా నియమింపబడిన కె.అనురాధ పిడి డ్వామ అధికారిగా నియమి తులైన కె.సుబ్బారావు జిల్లా పరిషత్ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మ శ్రీ ప్రసాద్ని కలవడం జరిగింది. ఈ సందర్భంగా వారి శాఖల్లో అంశాలపై చర్చించారు.

## రతన్ టాటా ఆత్మకు శాంతి చేకూరాలి : మాజీ ఎమ్మెల్యే డిఎన్ఆర్



కైకలూరు,మేజర్ న్యూస్: స్థానిక రైల్వే స్టేషన్ రోడ్ నియోజకవర్గ వైసిపి పార్టీ కార్యాలయము నందు జిల్లా అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు దూలం నాగేశ్వర రావు (డిఎన్ఆర్) పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పి. గౌతం రెడ్డి, మరియు స్థానిక నాయకులతో కలిసి రతన్ టాటా చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం డిఎన్ ఆర్ మాట్లాడుతూ పారిశ్రామిక వేత్త సామాజిక సేవ రంగంలోనూ పేరుగాంచిన మహనీయుడు పద్మ విభూషణ రతన్ టాటా మరణం బాధాకరమని వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నామని అన్నారు. గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ భారత పారిశ్రామిక రంగానికి కాకుండా ప్రపంచ పారిశ్రామిక రంగానికి ఆయన ఎంతో ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చిన్న తాడినాడ సర్పంచ్ గండికోట ఏసుబాబు వైసిపి నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రంపల్లిలో పేకాట శిబిరంపై పోలీసుల దాడి

చింతలపూడి,మేజర్ న్యూస్: జంగారెడ్డిగూడెం డిఎస్పి యు రవిచంద్ర ఆదేశాలపై చింతలపూడి సిఐ రవీంద్ర ఆధ్వర్యంలో చింతలపూడి ఎస్ఐ కుటుంబరావు పేకాట శిబిరంపై దాడులు నిర్వహించారు. ఎస్ఐ,వారి సిబ్బందితో చింతలపూడి మండలం ఎర్రంపల్లి గ్రామంలో పేకాట స్థావరంపై దాడులు నిర్వహించి 5 గురు వ్యక్తులను అదుపులోనికి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ. 3,700 స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లుగా ఎస్ఐ వివరించారు.

## జెడ్పిలో టైపిస్ట్లకు కారుణ్య నియామకాలు




ఏలూరు,మేజర్ న్యూస్: జిల్లా పరిషత్ టైపిస్ట్లకు కారుణ్య నియామకము ద్వారా కండిషనల్ పద్ధతి పై నియామకం పొందిన టైపిస్ట్లు సిపిటి నందు ఉత్తీర్ణత సాధించినందున వారు టైపిస్టుగా మొదటగా విధులలో చేరిన తేదీ నుండి రెగ్యులర్ టైపిస్టులుగా నిర్ణయించుచు జారీ చేసిన ఉత్తర్వులను ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మ శ్రీ ప్రసాద్ టైపిస్ట్లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్యకార్య నిర్వహణ అధికారి కె. సుబ్బారావు పాల్గొన్నారు.

## వాహనం స్వాధీనం : చికెను వ్యర్థాలు ధ్వంసం




పెదపాడు,మేజర్ న్యూస్: చికెన్ వ్యర్థాలు అక్రమ రవాణాపై పై విస్తృత దాడులు నిర్వహిస్తున్న పెదపాడు ఇన్చార్జి ఎస్ఐ కట్టా శారద సతీష్, సిబ్బంది. పెదపాడు ఎస్ఐకి గురువారం రాబడిన సమాచారం మేరకు పెదపాడు మండలం రాజుపేట గ్రామములో వాహన తనిఖీలు నిర్వహించుచుండగా ఏపీ 39 వి ఏ 4475 నెంబరు గల మహీంద్రా ట్రక్కులో అక్రమంగా చికెను వ్యర్థాలను రవాణా చేస్తున్న విషయంపై డ్రైవర్,వాహనం యజమానిపై కేసును నమోదు చేసినట్లు గా ఎస్ఐ కట్టా శారద సతీష్ తెలియ చేశారు.

# శ్రీ దుర్గాదేవి అలంకరణలో కుంకులమ్మవారు



ద్వారకా తిరుమల,మేజర్ న్యూస్: ద్వారకాతిరుమల గ్రామ శివారులో భక్తుల పాలిట కొంగుబంగారమై విరాజిల్లుతున్న శ్రీ కుంకుళ్లమ్మ వారు ఆలయంలో దసరా ఉత్సవాలు 8వ రోజు గురువారం అమ్మవారు శ్రీ దుర్గాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.ఉదయం ఆలయ యాగశాలలో చండీహోమాము నిర్వహించి కుంకుమపూజలు చేస్తారు.భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు.సాయంత్రం 4గంటలకు లలితా సహస్రనామ పారాయణులు చేసి అమ్మవారికి ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహిచ బడునన్ని ఆలయ పూజారి భైరవ స్వామి తెలిపారు. బలుసు అపర్ణ చే అవధాన రాజహంసిని, అవధాన విద్య న్మణి,అవధాన విద్య కోకిల,అవధాన విద్య స్వరభి,దేవి శక్తిపీఠాల ఆవిర్భావం ప్రవచనాలు నిర్వహించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో ఆలకించారు. చిన్న వెంకన్న ఆలయానికి విచ్చేసే వివిధ ప్రాంతాల భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# భూ సేకరణ త్వరితగతిన పూర్తిచేసి నివేదిక అందజేయాలి

**– అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ ఆదేశం**



**ఏలూరు,మేజర్‌న్యూస్ : జిల్లాలో** భూ సేకరణకు సంబంధించిన నివేదికను త్వరితగతిన పూర్తిచేసి అందజేయాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా భూ సేకరణకు సంబంధించిన జిల్లా, డివిజన్, మండలస్థాయి, అధికారులతో సమీక్షా సమావేశం కలెక్టర్ కె. వెట్రిసెల్వి నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో భూ సేకరణలోని మధ్య ఆదాయం గ్రూప్‌హౌసింగ్ కోసం భూ సేకరణ, జంగారెడ్డిగూడెంలో పానీయాలు ట్రీట్ మెంట్ ప్లాంట్ కోసం భూ సేకరణ, జీలుగుమిల్లి మండలంలో నౌకాదళ విభాగానికి భూ సేకరణ, నూజివీడు నుంచి సుంకొల్లు రింగ్ రోడ్డుకోసం, పరిహార అటవీ నిర్మూలన బ్లాక్స్, జాతీయ రహదారుల కోసం భూ సేకరణ, కోర్టు కేసులు, తాడిపూడి లిఫ్టు ఇరిగేషన్ లో మట్టి సమస్యలు, చింతలపూడి మండలం రేచర్ల గ్రామంలో నేరుగా కొనుగోలు కింద బెల్ మౌత్‌లకోసంఅధనపు విస్తీరణకోసం, బిఎస్ఎన్ఎల్ స్ట్రెకర్‌కు సంబంధించిన భూములకు సంబంధించిన అంశాలు, మోడల్ పార్క్ కు సంబంధించిన భూసేకరణ, ఎపి ట్రాన్స్ కో,పవర్ గ్రిడ్ యొక్క ఎలక్ట్రికల్ టవర్లు మార్చడం గురించి,ఏలూరు జెడి ఫిషరీష్ కు సంబంధించిన ప్రభుత్వ భూములు కేటాయించడం, పరిశ్రమల శాఖ భూమి కేటాయింపు, ఎపిసిఆర్డిఏ భూమి కేటాయింపు, మత్స్యశాఖ భూమికేటాయింపు తదితర ప్రభుత్వ భూములకు సంబంధించిన విషయాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. దీనికి సంబంధించిన నివేదికలను వారం రోజుల్లోగా అందజేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారుసమావేశంలో జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, ఆర్అండ్‌బి ఎస్ఇ జి.జాన్ మోషే,జిల్లాలోని రెవెన్యూ డివిజనల్ అధికారులు, పశు సంవర్ధకశాఖ,పరిశ్రమల శాఖ,మండల తహశీల్దార్లు, విద్యుత్ శాఖ,గృహనిర్మాణ శాఖ,నేషనల్ హైవే, ఇరిగేషన్,తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో ముఖ్యం

**– జెసి రాహుల్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్**

**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్:** మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో ముఖ్యమని, ఇందుకు తగిన సౌకర్యాలు ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు.గురువారం స్థానిక కడియద్దం వద్ద వాడుకలో లేని స్విమ్మింగ్ ఫూల్ ను, గణేష్ నగర్ లో సగం నిర్మాణంలో ఆగిపోయిన ఇండోర్ స్టేడియం భవనాలను, నిట్ కళాశాల వద్ద క్రికెట్ మైదానాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, తాడేపల్లిగూడెం నియోజకవర్గం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ మానసికఉల్లాసానికి, ఆరోగ్యవంతమైన జీవనానికి క్రీడలు ఎంతో ముఖ్యమని, ఇందుకు తగిన ఏర్పాట్లు చేయాల్సి అవసరం ఎంతైనా ఉందన్నారు. విద్యార్థులు, యువత ప్రతిరోజు ఏదో ఒక క్రీడను అభ్యసించాలని సూచించారు. విద్యతో పాటు క్రీడలు కూడా అవసరమని, పట్టణ ప్రజలకు క్రీడలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడానికి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంలో తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్



కడియద్దం స్విమ్మింగ్ ఫూల్ వినియోగంలోనికి తీసుకోవడానికి అవసరమైన నిధులను మంజూరు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ను కోరడం జరిగింది. గణేష్ నగర్‌లో ఇండోర్ స్టేడియం నిర్మాణాలను పూర్తి చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించడం జరుగుతుందని తెలిపారు.ఈ పర్యటనలో తాడేపల్లిగూడెం నియోజకవర్గం శాసన సభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్, రెవెన్యూ డివిజనల్ అధికారి వై. భవాని శంకరి, మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు, తాహసిల్దార్ పి. సునీల్, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు ఉన్నారు.

# ప్రకృతి వ్యవసాయాన్ని పరిశీలించిన నీతి ఆయోగ్ బృందం






**ఏలూరు,మేజర్ న్యూస్ :** నీతి ఆయోగ్ (వ్యవసాయం) సభ్యులు ప్రొఫెసర్ డాక్టర్ రమేష్ చంద్ నేతృత్వంలో రాష్ట్రంలో రెండు రోజుల పాటుప్రకృతివ్యవసాయకార్యక్రమాలను పరిశీలించేందుకు వచ్చిన బృందం గురువారం ఏలూరు జిల్లాలో పర్యటించింది. ఎనిమిది మందితో కూడినఈబృందం తొలుత జిల్లాలోని వెంకటాపురం గ్రామానికి వెళ్ళి అక్కడ వర్షాకాలానికి ముందు విత్తన గుళికలను విత్తిన విధానము, ప్రకృతి వ్యవసాయం 9 సార్వత్రిక సూత్రాలను, బయో ఇన్పుట్లు తయారు చేసే పద్ధతులు, ఎఎండీఎస్ కిట్లను పరిశీలించారు. అదే గ్రామంలో తలారి జ్యోతి,నాగమణి, జయరాజు పొలాల్లోప్రకృతివ్యవసాయ విధానంలో అనుసరిస్తున్న వరి కాంపాక్ట్ బ్లాకులను సందర్శించారు. 10 మంది రైతులు మూకుమ్మడిగా 16 ఎకరాల విస్తీర్ణంలో విత్తన దశ నుండి పంట నూర్పిడి వరకు ఎలాంటి రసాయనాలు వాడకుండా పంటలు పండించిన విధానంను పరిశీలించి రైతుల అనుభవాలను అడిగి తెలుసున్నారు. సాంప్రదాయ రసాయన క్షేత్రాలకు, ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలకు గల వత్యాసాలను బృంద సభ్యులు పరిశీలించారు. సంవత్సరం నుండి రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటిస్తూ మరీ ముఖ్యంగా వినూత్నంగా వరి సాగులో గట్ల పొడగింపు విధానంతో వివిధ రకాల పంటలు పండిస్తూ మంచి ఫలితాలుపొందుతున్న విషయాన్ని బృందం గమనించింది. గట్ల విస్తరణ చేసిన రైతుల పొలంలో 250 రూపాయల ఆదాయం రాగాగట్లవిస్తరణ చేయని రైతులకు 20850 ఆదాయం వచ్చిందని రైతులు వివరించారు. అంతర పంటల ద్వారా వరి పంటలో ప్రకృతి వ్యవసాయ రైతులు ఎక్కువ ఆదాయం పొందుతున్నట్లు నీతి ఆయోగ్ సభ్యులు గమనించారు. అదే గ్రామంలో మహిళా సంఘాల ప్రతినిధులతో బృంద సభ్యులు చర్చించారు. ప్రకృతి వ్యవసాయం చేయడం వల్ల భూమి సారవంతంకావడంతోపాటుపోషక విలువలు అధికంగామండడం చేత ప్రజల ఆరోగ్యం మెరుగుపడుతోందని మహిళలు నీతి ఆయోగ్ సభ్యులకు తెలిపారు.అంతే కాకుండా మంచి వాతావరణ మార్పులకు ప్రకృతి వ్యవసాయం మార్గంగా నిలుస్తుంది అని వివరించారు. బృందం వట్లూరు లోని టీటీడీసీ భవనంలో రైతులతో ముచ్చటించారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శామ్యూల్ ఆనంద్ సీనియర్ కన్సల్టెంట్ డి.వి.రాయుడు,ప్రసాద్, సీనియర్ మాటెక్ లీడ్ గోపిచంద్, డాక్టర్ జాకీర్ హుస్సేన్, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ తాతారావు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్యంపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు - మున్సిపల్ కమిషనర్



నర్సాపురం, మేజర్ న్యూస్ : పట్టణంలోని పలు వార్డుల పరిధిలో గురువారం మున్సిపల్ కమిషనర్ యం అంజయ్య పారిశుధ్యం పనుల ప్రగతిని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పారిశుధ్య పనులనుపై ఎటువంటి నిర్లక్ష్యం వహించ వద్దని డోర్ టు డోర్ తడిచెత్త పొడి పొడిచెత్త వేరు వేరుగా సేకరణకు సంబంధించి పురోగతిని ప్రతి పనివారిని ఆయన అడిగి తెలుసుకున్నారు. దోమల నిర్మూలనకు గాను యం యల్ ఆయిల్ విధిగా స్ప్రే చేయవలసినదిగా శానిటరి సిబ్బందిని అదేశించారు. తరుచూ ఎటువంటి సెలవులు పెట్టకుండా గైరుహాజరు అయిన పారిశుధ్య సిబ్బంది పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని వారి హాజరు శాతము మరింత పెంపుదల చేయుటకు కృషి చేయవలసినదిగా శానిటరీ ఇన్స్పెక్టర్ లను ఆదేశించారు. పారిశుధ్య పనులు ప్రజల ఆరోగ్యంతో ముడిపడి ఉన్నది కాబట్టి వాటియందు నిర్లక్ష్య వైఖరి చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రజలుకు ఎటువంటి ఇబ్బంది కలగకూడదు అన్నారు. ప్రజా సమస్యలపై సత్వర పరిష్కరమే తమ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో కొప్పాడ కృష్ణవేణి, కుమార్ శానిటిరి ఇన్స్పెక్టర్ ప్రసాద్ కిశోర్,శానిటరీ మేస్త్రీలు. సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతిష్ఠాత్మక జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ 2024 ప్రదానోత్సవ కార్యక్రమం ఈ శనివారం సాయంత్రం 6 గంటలకు మీ జీ తెలుగులో..!




ఏలూరు మేజర్ న్యూస్: నిరంతరం ప్రేక్షకులకు వినోదం అందిస్తూ విజయవంతంగా కొనసాగుతున్న ఛానల్ జీతెలుగు.ఎదురులేని ప్రయాణంలో ఛానల్ ఉన్నతికిత మవంతు కృషి చేస్తున్న ప్రతిభావంతులైన నటీనటులు, కళాకారులు, దర్శకులు, రచయితలు, నిర్మాతలు.. అందరినీ గౌరవిస్తూ అందించే సత్కారమే జీ తెలుగు కుటుంబం అవార్డ్స్. ప్రతిష్ఠాత్మక జీ తెలుగు కుటుంబ అవార్డులను అందుకుని మరింత ఉత్సాహంతో ముందుకు సాగాలని నటీనటులను ప్రోత్సహిస్తుంది. ప్రతి ఏటా ఘనంగా జరిగే జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ వేడుక ఈ సంవత్సరం మరింత వైభవంగా జరిగింది. జీ తెలుగు తారలు, టాలీవుడ్ ప్రముఖులతో సందడిగా సాగిన జీ తెలుగు కుటుంబం అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమ మొదటి భాగం అక్టోబర్ 12 సాయంత్రం 6 గంటలకు, మీ జీ తెలుగులో.. తప్పక చూడండి! టాలీవుడ్ ప్రముఖులు, బుల్లితెర నటీనటులతో సందడిగా సాగిన జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ 2024 పార్ట్ 1కార్యక్రమానికి ఎనర్జిటిక్ జోడీ రవి-లాస్య వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు.జీ తెలుగు సీరియల్స్ కుటుంబాలన్నీ కలగలిసి ఊరేగింపుతో ఘనంగా మొదలైన కార్యక్రమం అద్భుత ప్రదర్శనలు, అనుభవాలు, భావోద్వేగాల సమాహారంగా సాగుతుంది. ఇక, జీ తెలుగు పాపులర్ సీరియల్స్ పడమటి సంధ్యారాగం, నిండు నూరేళ్ల సావాసం నటీనటులు ఆడే ఫజిల్ గేమ్ ఆద్యంతం ఉత్కంఠ రేకెత్తిస్తుంది. టాలీవుడ్ సీనియర్ నటీనటులు భానుచందర్, అర్చన ఈ కార్యక్రమానికి హాజరై తమ అనుభవాలను పంచుకుని నవ్వులు పూయించారు. జీ తెలుగు సీరియల్ జంటలతో సాగే మ్యూజికల్ డాన్స్ వార్లో సరిగమప సింగర్స్ పోటాపోటీ ప్రదర్శన ఆకట్టుకుంటుంది. అంతేకాదు, ఈ వేడుకకు మెగాబ్రదర్ నాగబాబు ముఖ్య అతిథిగా హాజరై జీ తెలుగుతో తన అనుబంధాన్ని పంచుకున్నారు. మెగాస్టార్ చిరంజీవి గిన్నిస్ వరల్డ్ రికార్డ్లో చోటు దక్కించుకున్న సందర్భంగా డ్రామా జూనియర్స్ చిన్నారుల ప్రత్యేక ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంటుంది. యాక్షన్ ప్రియుల కోసం లైవ్లో గగన్ రౌడీలతో చేసే ఫైట్ సీక్వెన్స్ ఆసక్తికరంగా సాగుతుంది. డాన్స్ కాంపిటీషన్లో భాగంగా జూనియర్లు రెట్రో ప్రదర్శన ఇవ్వగా, సీనియర్లు ట్రెండింగ్ పాటలకు డాన్స్ చేసి అలరిస్తారు. రామలక్ష్మి&శౌర్య, ఆద్య&శ్రీను,రూప&రాజు, శ్రీకర్ అండ్ అవని జంటలు వేదికపై చేసే సందడి సరదాగా సాగుతుంది. సీనియర్ నటీమణులు అన్నపూర్ణమ్మ, వై.విజయ సీరియల్ కోడళ్లతో చేసే సంభాషణ కడుపుబ్బా నవ్విస్తుంది. అద్భుతమైన ప్రదర్శనలతోవినోదంగాసాగేఈ కార్యక్రమంలో మీ అభిమాన నటులు ఏఅవార్డు గెలుచుకున్నారో తెలుసుకోవాలంటే జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ 2024 కార్యక్రమాన్ని మిస్ కాకుండా చూసేయండి.

# ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన అడిషనల్ ఎస్పి



**పెదవేగి,మేజర్ న్యూస్:** గత 5 ఏళ్ల వైసిపి దుర్మార్గపు పాలనలో సామాన్య ప్రజలపై జరిగిన ఎన్నో అన్యాయాలు, అక్రమాలు, దాడులకు కొందరు పోలీస్ సిబ్బంది సైతం అండగా నిలిచి సామాన్య ప్రజల్లో పోలీస్ శాఖపై ఉండే నమ్మకాన్ని నాశనం చేశారని, అందువల్లనే ప్రజల్లో పోలీస్ శాఖపై ఉండే భరోసాను తిరిగి కల్పించేలా ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర పోలీస్ శాఖను సైతం పూర్తిగా ప్రక్షాళన చేస్తూ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు.ఏలూరు జిల్లా అదనపు ఎస్పీ గా ఇటీవల భాధ్యతలు చేపట్టిన నక్కా సూర్యచంద్రరావు గురువారం ఉదయం దుగ్గిరాల లోని క్యాంపు కార్యాలయంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ గతంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాతో పాటు నూతనంగా ఏర్పడిన ఏలూరు జిల్లాలో వివిధ హోదాల్లో విధులు నిర్వహించి జిల్లాలోని విభిన్న పరిస్థితులపై అవగాహన ఉన్న నక్కా.సూర్య చంద్రరావు జిల్లాకు అదనపు ఎస్పీగా రావటం అభినందనీయం, ఆనందదాయకం అని అన్నారు. ఈకార్యక్రమంలోలి మండల పార్టీల అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ ,లావేటి శ్రీనివాస్, బొప్పన సుధా,నంబూరి నాగరాజు, పార్టీ నాయకులు తాతా సత్యనారాయణ, పర్వతనేని రామకృష్ణ సహా పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# తక్కువ ధరలకే నిత్యవసరాలు - ఆర్డీవో దాసి రాజు



నర్సాపురం,మేజర్ న్యూస్: బహిరంగ మార్కెట్లో ఉల్లిపాయలు, టమోటా, ఆయిల్ తదితర నిత్యవసరాలు ఎక్కువ ధరలకు అమ్ముతున్నందున ప్రభుత్వం తక్కువ ధరకే అమ్మకాలు చేస్తుందని ఆర్డివో దాసిరాజు అన్నారు. గురువారం పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఉల్లిపాయలు, టమోటా, మంచి నూనె ప్రజలకు అందుబాటులో ఉండే ధరలకు ప్రభుత్వం విక్రయిస్తుందని దీనిని ప్రజలు వినియోగించుకోవాలన్నారు. బహిరంగ మార్కెట్లో కూడా రేట్లు మామూలు స్థితికి తీసుకువచ్చేలాగా ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రాజరాజేశ్వరి, మున్సిపల్ కమిషనర్ యం అంజయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ కొత్తపల్లి నాని, కౌన్సిలర్లు కోటిపల్లి సురేష్, బొమ్మిడి సూర్య కుమారి, మాజీ వైస్ చైర్మన్ లు అధికారి అనంతరామారావు, పొన్నాల నాగబాబు, ఆర్ ఐ లు నానాజీ, ఐతం సత్యనారాయణ, కోటిపల్లి వెంకటేశ్వరరావు, అధికారి ఏసు తదితరులు పాల్గొన్నారు.

# రతన్ టాటా మృతి దేశానికే తీరని లోటు

**- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** ప్రముఖ వ్యాపార వేత్త రతన్ టాటా మృతి దేశానికి, పారిశ్రామిక రంగానికి తీరని లోటని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్ గురువారం ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు. విలువలతో కూడిన వ్యాపారంతో రతన్ టాటా ఒక పెద్ద బ్రాండ్ ను సృష్టించారని కొనియాడారు.సంపదను సృష్టించడమే కాకుండా…ఆ సంపదను సమాజంలో అన్ని వర్గాలకు చేరేలా రతన్ టాటా ఎంతో కృషి చేశారని అన్నారు.తన ఆదాయంలో 60 నుండి 65 శాతం వరకు వివిధ దాతృత్వ కార్యక్రమాల కోసం ఉదారంగా దానం చేసి ప్రజల హృదయాలలో సుస్థిరంగా నిలిచిపోయార న్నారు.మధ్యతరగతి ప్రజలకు సొంత కారు భాగ్యం కలిగించే ఉద్దేశంతో కేవలం రూ.1 లక్ష కే నానో కారును అందజేశారన్నారు.రతన్ టాటా మృతి పారిశ్రామిక రంగానికే కాకుండా దేశానికే తీరనిలోటన్నారు.

# దసరా ఉత్సవాలలో అమ్మవారికి ప్రత్యేక పూజలు



జీలుగుమిల్లి,మేజర్ న్యూస్: మండలంలోని పి.నారాయణపురం గ్రామంలో దసరా ఉత్సవంలో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి తీర్ధ ప్రసాదాలను అందించారు. అలాగే భక్తులకు అన్నసమారాధన చేశారు. ఈ అన్నసమరాదనకు కావలసిన ధనాన్ని ఎంపిటిసి నాలి శ్రీనివాస్, ఎమ్మెల్యే పిఏ. చిర్రి సురేంద్ర, సిబ్బంది సహకారం అందించినట్లు నాలి శ్రీనివాస్ తెలిపారు.

# రతన్ టాటాకి ఘన నివాళులు :శాసనసభ్యులు డాక్టర్ కామినేని



**కైకలూరు, మేజర్ న్యూస్,** స్థానిక శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్ నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్ రావు అనంతరం వరాహపట్నం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ వరాహ లక్ష్మి నరసింహ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కైకలూరు క్యాంపు కార్యాలయం నందు భారతదేశ ప్రముఖ పారిశ్రామికవేత్త టాటా గ్రూప్ మాజీ చైర్మన్ టాటా చారిటబుల్ ట్రస్ట్ అధినేత రతన్ టాటా స్వర్గస్తులయ్యారు వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కామినేని శ్రీనివాస్, బీ దా మస్తాన్ రావు,మాట్లాడుతూ వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరింపజేసి విజయవంతంగా నడిపించిన పారిశ్రామిక వేత్త, నిరాడంబరం, నిబద్ధత, నిజాయితీ, విలువలకు కట్టుబడిన మహొన్నతమైన వ్యక్తి అని కొనియా డారు. ఈ కార్యక్రమంలో మరియు కూటమి నాయకులు పూల రాజి బూరు బోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బుట్టాయిగూడెం ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం



బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్: బుట్టాయిగూడెం మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా గంజి మధు బాబు ( ప్రజాశక్తి) ఎన్నిక య్యారు. ఉపాధ్యక్షులుగా శిలం కృష్ణమోహన్( స్టార్ 9),కార్య దర్శిగా మరి రమేష్,( విశాలా ంధ్ర) జాయింట్ కార్యదర్శిగా కారం భాస్కర్( పెన్ పవర్) కోశాధికారిగా పాముల మురళిని( 7టీవీ ) ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మధుబాబు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.

ఈ కార్యక్రమంలో అందుగుల నానాజీ రావు(6టీవి),తలారి దాసు(టివి 37),జక్కుల దాసు( ఆంధ్ర జ్యోతి) నూకల క్రాంతి కుమార్( ప్రజా భూమి ),మామిడి శెట్టి శ్రీరామ్ ప్రసాద్( ఈనాడు), కోడూరి ఆనంద్ రావు( సాక్షి) తదితరులు ఉన్నారు

# వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే బాలరాజు





**- ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి ప.గో.జిల్లాల మధ్య పోటీలు**

**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్:** రెండు రాష్ట్రాలు నాలుగు జిల్లాలలో ఉన్న క్రీడాకారులతో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంటును ఆంధ్ర రాష్ట్రంలోని పోలవరం నియోజకవర్గం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అశ్వరావుపేట నియోజకవర్గం అశ్వారావుపేట మండలం రాచురపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి ఖమ్మం జిల్లా, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ను పాల్గొనే క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నా అన్నారు. ఇటువంటి అవకాశాల్ని క్రీడాకారులు వినియోగించుకొని జిల్లా స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు వెళ్లాలని క్రీడాకారులను ప్రోత్సహించారు. తాను వ్యక్తి గతంగా ఇటువంటి క్రీడా కార్యక్రమల్ని ఎప్పుడు ప్రోత్సాహిస్తానని అన్నారు. తొలిత క్రీడా ప్రాంగణానికి విచ్చేసిన శాసనసభ్యులు బాలరాజుకు క్రీడాకారులు అధికారులు పుష్పగుచ్ఛాన్ని అందించి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆదివాసి జెండాను ఆవిష్కరించి జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభించారు. కార్యక్రమంలో పి అంకంపాలెం ఎంపిటిసి నాలి శ్రీనివాస్, అశ్వరావుపేట మండల స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహా కనకదుర్గ దేవి అవతారంలో భక్తులకు దర్శనం



పాలకొల్లు, మేజర్ న్యూస్: పంచారామ క్షేత్రాలలో ఒకటైన శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి దేవస్థానం నందు దేవి శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా 8 వ రోజు అమ్మవారి అలంకరణ శ్రీ మహా కనకదుర్గ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు, అనేకమంది భక్తులు పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజించారు, భక్తులకు సౌకర్యార్థం దేవస్థానం కార్యనిర్వహణ అధికారి ముచ్చర్ల శ్రీనివాసరావు పర్యవేక్షణలో చేశారు, వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదములు అందజేశారు,

# నేడు అంతర్జాతీయ బాలికల దినోత్సవం

## – ఏర్పాట్లపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి



**ఏలూరు,మేజర్ న్యూస్:** బాలికలు, యువతలు వారి వారి రంగాలలో సాధించిన విజయాలు, పరిశోధనలకు సంబంధించి సాధించిన అభివృద్ధిని ప్రతిబింబించేలాగా అంతర్జాతీయ బాలికల వేడుక దినోత్సవాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి పిలుపు నిచ్చారు. అంతర్జాతీయ బాలిక దినోత్సవం 2024ను పురస్కరించుకుని ఈనెల 11వ తేదీ శుక్రవారం అంతర్జాతీయ బాలిక దినోత్సవం ఏలూరు జిల్లాలో వట్లూరు,డిఆర్ డీ ఏ ట్రైనింగ్ సెంటర్‌లో నిర్వహించడం జరుగుతుంది .ఈ సందర్భంగా జిల్లాలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం నిర్వహణ ఏర్పాట్లు పై గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సంవత్సరం తీమ్ "భవిష్యత్తు కోసం బాలికల గలం" అనే నినాదం తోటి ఈ సంవత్సరం అంతా వివిధ రకాలుగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమాన్ని గ్రామస్థాయి మండల స్థాయి డివిజనల్ స్థాయి జిల్లా స్థాయిల్లో నిర్వహించవలసిందిగా అందరు అధికారులను ఆదేశించడం జరిగింది.స్థానిక ప్రజాప్రతిని భాగస్వామి చేయాలన్నారు. ముఖ్యంగా ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ వారు కోఆర్డినేట్ చేసుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు.జిల్లా స్థాయిలో నిర్వహించే కార్యక్రమంలో ఇప్పటివరకు బాల్యవివాహాలను ఎదుర్కొని బాల్య వివాహాల నుంచి బయటపడి చదువును కొనసాగిస్తూ సమాజానికి మంచి సందేశాన్ని అందిస్తూ ఉన్నటువంటి బాలికలను గుర్తించి వారిని బాల్యవివాహాలను నిషేధించడానికి నిర్వహించే అవగాహన కార్యక్రమాలకు జిల్లా అంబాసిడర్స్‌గా గుర్తించడం జరుగుతుం దన్నారు. సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పి.దాత్రి రెడ్డి, ఐసిడిఎస్ పిడి కే పద్మావతి డిఆర్డిఏ పిడి ఆర్ విజయ రాజు జెడ్పి సీఈవోకె .సుబ్బారావు, డిసిపిఓ సూర్య చక్రవేణి తదితరులు పాల్గొన్నారు

## దసరా శరన్నవరాత్రుల్లో రెడ్డి అప్పల నాయుడు పూజలు



ఏలూరు,మేజర్ న్యూస్: శ్రీ శ్రీ శ్రీ దేవి శరన్నవరాత్రులు మహెూత్స వాల్లో భాగంగా 8వరోజు గురువారం దుర్గాదేవి అలంకారంలో కొలువుదీరిన దక్షిణపు వీధిలో ఉన్న మార్కండేయ స్వామి వారి దేవాలయం నందు జరుగుతున్న దసరా మహెూత్సవముల వేడుకల్లో, మాదేపల్లి రోడ్డులో శ్రీ కనకదుర్గమ్మ గుడివద్ద జరుగుతున్న దసరా మహెూత్సవముల వేడుకల్లో, బెనర్జీ పేటలోని కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం నందు జరుగుతున్న దసరా వేడుకల్లో, కొత్తూరు గ్రామంలో ఉన్న శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం నందు జరుగుతున్న దసరా వేడుకల్లో ఆలయ కమిటీల వారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధికార ప్రతినిధి ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు వీరికి ఆలయ అర్చక స్వాములు వేదమంత్రాలతో ఆశీర్వచనం అందజేయగా, ఆలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. తదనంతరం ఆలయ ప్రాంగణంలోని పలు ఉపాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,అధిక సంఖ్యలో భక్తులు, జనసేన పార్టీ జిల్లా నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశీ నరేష్, నాయకులు రెడ్డి గౌరీ శంకర్,జనసేన రవి,ఇద్దుం చిరంజీవి తదితరులు పాల్గొన్నారు..

## మానసిక విభిన్న ప్రతిభావంతుల హెూమ్ సందర్శించిన జిల్లా జడ్జి



**ఏలూరు,మేజర్‌న్యూస్ :**రాష్ట్రన్యాయసేవాధికారసంస్థ అమరావతి, జిల్లాన్యాయ సేవాధికార సంస్థ చైర్మన్,జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తంకుమార్ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికారసంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ ప్రపంచ మానసిక విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా స్థానిక తంగేళ్లమూడిలోని మిషనరీ ఆఫ్ చారిటీ వారు నిర్వహి స్తున్న హెూమ్‌ను సందర్శించారు.హెూంలో ఉన్న వారికి అందిస్తున్న సదుపాయాల పైన వివరాలు అడిగి తెలుసుకు న్నారు, వారికి అందుతున్న వైద్య సదుపాయాలు, ఆహార సదుపాయాల పైన వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే వారికి ప్రభుత్వ పథకాలు పొందటంలో కానీ, వారికి ఏమైనా ఆస్తులు ఉన్న వాటినిపొందటములుఎదురయ్యేన్యాయ సమస్యలపై ఉచితన్యాయ సహాయం అందిస్తామని తెలియజేశారుఅలాగే ఈ కార్యక్రమంలో ప్యానల్ లాయర్ పి.వెంకటేశ్వరరావు సంస్థ పాల్గొన్నారు.

# ఎంఎల్‌సి ఎన్నికల ఓటర్ నమోదు పై అవగాహన

**ఏలూరు,మేజర్ న్యూస్:** త్వరలో జరగనున్న ఉమ్మడీ ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ,పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల నిమిత్తం గురువారం ఏలూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ఉమ్మడీ ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ,పట్టభద్రుల ఎంఎల్‌సి పరిశీలకుడు వేపాడ చిరంజీవి రావు అధ్యక్షతన ఎన్నికలకు సంబంధించిన ఓటరు నమోదు పై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య(చంటి), ఏలూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అధికార ప్రతినిధి ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు హాజరయ్యారు.. ఉమ్మడీ ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్ధిగా ప్రతిపాదనలో ఉన్న పేరాబత్తుల రాజశేఖర్ ,వారితో పాటు ఏలూరు నియోజకవర్గ జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో భాగంగా త్వరలో జరగనున్న ఉపాధ్యాయ,పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికలకు సంబంధించి ఓటరు నమోదు ప్రక్రియ పై అవగాహన కల్పించి దానితో పాటు క్షేత్ర స్థాయిలో కార్యాచరణ, ప్రణాళిక పై కార్యకర్తలకు పలువురు నాయకులు దిశ నిర్దేశం చేశారు.. అదే విధంగా ఎంఎల్‌సి అభ్యర్థిగా ప్రతిపాదనలో ఉన్న పేరాబత్తుల రాజశేఖర్‌ని కార్యకర్తలకు పరిచయం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) మాట్లాడుతూ ఏ విధంగా అయితే మొన్న జరిగిన సార్వత్రిక




ఎన్నికల్లో ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం ఘన విజయం సాధించడానికి కార్యకర్తలంతా కృషి చేశారో, అదే విధంగాఎంఎల్‌సి ఎన్నికలను ప్రతి ఒక్కరూ కీలకంగా తీసుకొని క్లస్టర్లు, గ్రామాల వారీగా పని చేయాలని కోరారు.

– రతన్ టాటా మృతికి సంతాపం –అనంతరం భారత పారిశ్రామిక దిగ్గజం రతన్ టాటా మరణించటంతో వారి ఆత్మకు శాంతి కలగాలని నాయకులు, కార్యకర్తలు మౌనం పాటిస్తూ సంతాపం తెలిపారు.. ఈ కార్యక్రమంలో వివిధ హెూదాల్లో ఉన్న జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, క్లస్టర్ ఇంచార్జీలు, డివిజన్ ఇంచార్జీలు పాల్గొన్నారు..

## యువత గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి



**పాలకోడేరు,మేజర్‌న్యూస్:** యువత విద్యా భాండాగారాన్ని సద్వినియోగం చేసుకొని విజ్ఞానవంతులు కావాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం పాలకోడేరు మండలం కుమ్ముదవల్లి వీరేశలింగం కవి సమాజ పబ్లిక్ ప్రవేట్ గ్రంథాలయం ను జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి సందర్శించారు. గ్రంథాలయం పరిసరాలను పరిశీలించి గ్రంథాలను, పుస్తకాలను పరిశీలించారు. గ్రంథాలయం తీర్చిదిద్దిన తీరును చూసి ఆహ్లాదకరంగా చాలా బాగుంది అని ఆనందం వ్యక్తుపరిచారు ఎప్పుడు స్థాపించారు రోజుకి చదువుకోవటానికి ఎంత మంది వస్తున్నారు దీనీ నిర్వహణ ఎలా జరుపుతున్నారు అని నిర్వాహకులు భూపతి రాజు నాగేంద్ర వర్మను అడిగి తెలుసుకున్నారు. ఈ గ్రంథాలయమును భూపతి రాజు తిరుపతి రాజు స్థాపించారని గ్రంథాలయంనకు మంచి పేరు ప్రఖ్యాతులు ఉన్నవని గ్రంథాలయం విశిష్టతను గురించి వారు జాయింట్ కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయమును నిర్వాహకులు అద్భుతంగా తీర్చిదిద్దారని అన్నారు. నేటి యువతకు పోటీ పరీక్షలకు గ్రంథాలయంలో పుస్తకములు చాలా ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. పిల్లలు సెల్ ఫోనులతో ఎక్కువ సమయం గడపకుండా ఇలాంటి విశిష్టత కలిగిన లైబ్రరీలకు వచ్చి మంచి పుస్తకములను బాగా చదువుతే మంచి జ్ఞానమును సంపాదించుకుని జీవితంలో బాగా అభివృద్ధి చెందటానికి ఉపయోగపడతాయని జిల్లా జాయింట్ కలెక్టర్ అన్నారు. ఆయన వెంట తాహసిల్దార్ ఎన్.డి.విజయలక్ష్మి, ఎంపీడీవో ఎం.ఇ రెడ్డి, లైబ్రరీ నిర్వాహకులు భూపతి రాజు నాగేంద్ర వర్మ, వి ఆర్ ఓ కె.సుబ్రహ్మణ్యం, తదితరులు ఉన్నారు.

## మహిళా మార్ట్ ద్వారా ఎక్కువ ఆదాయం వచ్చేలా కృషి



తణుకు,మేజర్ న్యూస్: మహిళా మార్ట్ ద్వారా ఎక్కువ ఆదాయం ఆర్జించేలా మరింత కృషి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు.గురువారం తణుకు రూరల్ మండలం వేల్పూరు పంచాయితీ వద్ద ఉన్న మహిళా మార్ట్ ను జిల్లా జాయింట్ కలెక్టర్ టి .రాహుల్ కుమార్ రెడ్డి పరిశీలించారు. మహిళా మార్ట్ ను నిర్వహిస్తున్న మహిళలతో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రోజుకు ఎంత వ్యాపారం జరుగుచున్నది, స్టాకు ఎక్కడ నుంచి తీసుకొస్తున్నారు, ఇప్పటివరకు ఎంత సేల్స్ చేశారు, సుమారు నెలకు ఆదాయం, ఖర్చులు వివరాలను అడిగారు. సేల్స్ ను పెంచేందుకునేందుకు కొత్త ఆలోచన చేయాలని సూచించారు. డోర్ డెలివరీ సిస్టం అమలుకు పరిశీలించాలన్నారు. దీనివలన అమ్మకాలు మరింత పెరుగుతాయని మహిళా మార్ట్ టీం లీడర్లకు సూచించారు. ఈ సందర్భంలో మహిళా మార్ట్ కు వచ్చిన వినియోగదారులతో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ మీరు బయట కొనే వస్తువులకు, మహిళా మార్ట్ లో కొనే వస్తువులకు వ్యత్యాసములు ఏమన్నా ఉన్నాయా అని అడగగా బయట మార్కెట్లో కన్నా మహిళా మార్ట్ లో సరుకులు తక్కువ ధరకు వస్తున్నాయని, సరుకు నాణ్యత బాగుందని బదులిచ్చారు. ఆర్థికంగా ఎదగాలంటే సమాజంలో అన్ని తెలుసుకుని అవకాశాలను అందిపుచ్చుకుని ముందుకు వెళ్లాలని జిల్లా జాయింట్ కలెక్టర్ జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంలో తాహసిల్దార్ డి వి ఎస్ ఎస్ అశోక్ వర్మ, ఏపిఎం ఏ.రామకృష్ణ, పంచాయతీ సెక్రెటరీ, సీసీలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిర్లక్ష్యం, వైపరీత్యాలతో వ్యవసాయాన్ని వదిలేస్తున్న రైతులు







**- నర్సాపురం,యలమంచిలి, మొగల్తూరు మండలాల్లో 50 నుండి 60 వేల ఎకరాలకు తగ్గిన సాగు**
**- దిక్కుతోచని స్థితిలో అన్నదాతలు - బీడులుగా మారుతున్న పోలాలు**

**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్:** తీర ప్రాంతం అంటేసారవంతమైన భూములు, అధిక దిగుబడి సాధించే అనుభవజ్ఞులైన రైతులు పోషకాహారం కలిగినధాన్యాన్ని పండించే నిపుణులు ఉంటారనిదేశమంతా తెలుసు. నర్సాపురం, మొగల్తూరు, యలమంచిలి మండలాల్లో ఒకప్పుడు 50వేల ఎకరాల్లో వరిసాగు చేసేవారు. కాలక్రమంలో ఆక్వాసాగు ఊపొం దుకోవటంతోఎక్కువ శాతంరొయ్యలు,చేపల చెరువులుగా రూపాంతరం చెందాయి. రొయ్యల సాగులో అధిక లాభాలు రావటంతో రైతుల ఆ దిశగా దృష్టి సారించి వరి పండించే చే లను చెరువులుగా మార్చేశారు. గత పదేళ్లుగా నర్సాపురం మండలంలో 9,700 యలమంచిలిలో 7వేలు, మొగల్తూరులో 2,500ఎకరాల్లో వరి సాగు చేస్తున్నారు. ఎన్ని కష్టాలు వచ్చినా, ఎన్ని నష్టాలు వచ్చినా ప్రతి ఏటా రెండు పంటలు పండించేందుకు రైతుల కృషి చేస్తూనే ఉన్నారు. పకృతి వైపరీత్యాలు వల్ల నష్టం జరిగినప్పటికీ మరొకసారి ప్రయత్నం చేద్దామని సాగును కొనసాగించేవారు. మురుగు కాలువలు ఆధునీకరణ చేయకపోవడం, మురుగునీరు క్రిందికి వెళ్లే దారి లేక ఏటా నాట్లు వేసిన పొలాలు మునిగిపోయినప్పటికీ, రైతు మరలా మరలా ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. రైతు జీవించి ఉన్నంతకాలం తన ప్రాణం పొలం చుట్టూనే తిరుగుతూ ఉంటుంది.ఎక్కువ సమయం పొలం గట్లనే గడిపేందుకు ప్రయత్నిస్తూ ఉంటాడు. పంట పొలాలతో రైతులకు అటువంటి అనుబంధం ఉంటుంది.ఈ ఏడాది సార్వా నారుమడులు వేసిన వెంటనే అధిక వర్షాలు కురిసాయి.దీంతో నారుమడులు 70 శాతం ముంపునకు గురై పాడైపోయాయి.కొన్ని రోజుల తర్వాత తిరిగి నారుమడులు వేశారు. మరొకసారి వర్షాలు రావడం పూర్తిగా నారుమడులు మునిగిపోవడంతో రైతు దిక్కుతోచని స్థితికి వెళ్లాడు. సార్వా తిరిగి సాగు చేయాలంటే మురుగునీరు వరి చేల నుండి బయటకు వెళ్లే మార్గం లేదు. డ్రైన్లు పూర్తిగా నిండిపోవడంతో నీరు కిందకి వెళ్ళక ఎక్కువ రోజులు చేల లోనే ఉండిపోవటంతో ఇక సాగు చేయలేమంటూ రైతులు చేతులెత్తేశారు. ఎకరాకు50నుండి 60 బస్తాలు పండే భూముల్లో గుర్రపు డెక్క, తామర పువ్వులు దర్శనమిస్తున్నాయి. నర్సాపురం మండలంలో 3వేలు, మొగల్తూరులో 500, యలమంచిలి లో 3వేల ఎకరాల్లోనే ప్రస్తుతం సాగు కొనసాగుతుంది. నాట్లు వేసి ప్రతిరోజు పొలం ఎలా ఉంది అని చూసుకునే రైతు గుర్రపు డెక్క,తామర పువ్వులు,గడ్డితో నిండిన భూములను చూసి కన్నీరు పర్యంతమవుతున్నారు. ఇప్పటికైనా పాలకులు అన్నదాతపై జాలి చూపి డ్రైన్లను ప్రక్షాళన చేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నది.

# ఇరువురు రోగులకు సహాయం చేసిన తట్టవర్తి




**పాలకొల్లు,మేజర్ న్యూస్:** ఎదుటివారికి ఓదార్పు, ఆనందం కలిగించే సాయం చేయడం ద్వారా మనకు ఎంతో మానసిక ఆనందం కలుగుతుందని వాకర్స్ క్లబ్, పాలకొల్లు అధ్యక్షుడు తటవర్తి సుధాకర రావు అన్నారు. గురువారం ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం ,సందర్భంగా గుండె, మెదడుకు సంబంధించిన వ్యాధులతో బాధపడుతున్న పాలకొల్లు పట్టణానికి చెందిన ఇద్దరు పేద రోగులు కుంపట్ల శ్రీనివాస్,వై. కరుణ లకు 12 వేల రూపాయల విలువైన మందులను పాలకొల్లు ప్రియాంక టవర్స్ వద్ద క్లబ్ తరపున అందించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి షేక్ పీర్ సాహెబ్, కోశాధికారి పోతుల ఉమాశంకర్ రావు, ఉపాధ్యక్షుడు మానెం బసవరాజు , జవ్వాజి కళ్యాణ్, శీరం ఆనంద కృష్ణ తదితరులు పాల్గొన్నారు...

# లారీ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

**- ఇసుక రవాణా మండలంలో ఉన్న లారీలతో చెయ్యాలి**



**కుక్కునూరు,మేజర్ న్యూస్ :** మండలంలోని ఇబ్రహీంపేట ఇసుక ర్యాంపు నుండి జరిగే ఇసుక సరఫరాను లోకల్ లారీలతో రవాణా చెయ్యాలని సిఐటియు మండల కార్యదర్శి యర్రం సాయికిరణ్ ప్రభుత్వాని కోరారు. గురువారం ది.లారీ అండ్ మినివ్యాన్ టాటా ఎ.సి. బోలోరో ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ సమావేశం నిర్మల వెంకటేశ్వర్లు అధ్యక్షతన లారీ యూనియన్ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో సాయికిరణ్ పాల్గొని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి చాల ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇసుక ర్యాంపులు మండలంలోని లారీ కార్మికులకు అన్యాయం జరుగుతుందని స్థానికంగా ఉన్నటువంటి లారీలకు కిరాయిలు లేక అవస్థలు పడుతుంటే స్థానిక ఇసుక ర్యాంపులలో బయట నుండి లారీల ద్వారా ఇసుక రవాణా చేయడం వలన స్థానికంగా ఉన్న లారీలకు అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్థానిక లారీలకు ఇసుక రవాణా అప్పగించాలని తద్వారా ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ వలిపాషా,సభ్యులు ఎల్లయ్య,కట్టబోయిన మల్లేష్, రవి,కాశీ,ఓగిరాల నాగరాజు,అంగిరేకుల వెంకటేశ్వరావు, కొప్పెర శ్రీను తదితరులు పాల్గొన్నారు. కట్టబోయిన మల్లేష్,రవి,కాశీ,ఓగిరాల నాగరాజు,అంగిరేకుల వెంకటేశ్వరావు, కొప్పెర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం



పాలకొల్లు,మేజర్ న్యూస్: మండలంలో దగ్గులూరు గ్రామం నందు అంతర్జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా నిర్వహిం చారు. అంగన్వాడి కేంద్రంలో కిషోర్ బాలికల సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా మహిళా కార్యదర్శి హేమశ్రీ మాట్లాడుతూ మహిళలకు రక్షణ కల్పించాలని,భరతమాత ముద్దు బిడ్డలైన ప్రతి బాల బాలికలను సంరక్షించాలని అన్నారు, ఈ కార్యక్రమంలో ఎం శ్రీదేవి. కిషోర్ బాలికలు పాల్గొని ర్యాలీ నిర్వహించారు.

## త్రాగునీటికి ఇబ్బందులు పడుతున్న టిడ్కో గృహాల ప్రజలు



పాలకొల్లు,మేజర్ న్యూస్: టిడ్కో గృహాలలో నివసించే వారికి త్రాగునీటికి చాలా ఇబ్బంది పడుతున్నారు, ట్యాంకరు మూడు రోజులకు ఓసారి రావడం, సమయానికి నివాసితులు అందుబాటులో లేకపోతే ఇక అంతే సంగతులు, ప్రతి ఇంటికి కులాయి కలెక్షను కూటమి ప్రభుత్వం ప్రకటించింది, అయితే నత్తనడకన పథకం అమలు కావడం లేదని, మంచినీటికి చాలా ఇబ్బంది పడుతున్నామని నివాసితులు వాపోతున్నారు, ఇప్పటికైనా ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్ ఇప్పించాలని ప్రజాప్రతినిధులను కోరుతున్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి




బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్: పేదలకు ఉచిత వైద్య శిబిరాలు ఎంతగానో ఉపయోగపడతాయని అచ్చియ్యపాలెం సర్పంచ్ కుంజా వెంకటేశ్వరరావు అన్నారు.తూర్పుగోదావరి జిల్లా నల్లజర్లలో డాక్టర్ పనిచేస్తున్న గంగాధర్ తన స్వగ్రామమైన అచ్చియ్య పాలెంలో ఆమెన్ ట్రస్ట్ సహకారంతో వైద్య శిబిరాన్ని గురు వారం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ వెంకటేశ్వ రరావు మాట్లాడుతూ పుట్టి పెరిగిన తన ఊరి ప్రజలు ఆరోగ్యవం తులుగా ఉండటం కోసం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమన్నారు. అలాగే తాను పనిచేసే చుట్టుపక్క ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారని ఆయన తెలియ జేశారు. ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ముందుకు వస్తున్న ఆమెన్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు కర్రెడ్డి ఇవాంజెలిన్ అశోక్ ను అభినందించారు. కోట రామచంద్రపురం ఐటీడీఏ ఏ ఎం ఓ కొవ్వాసు శిరమయ్య మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో మరెన్నో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పేద ప్రజలకు వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ వైద్య శిబిరంలో 167 మంది రోగులకు వైద్య సేవలు అందించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దీపాంజలి, సిబ్బంది కొక్కిరపాటి సుబ్బారావు, టీ. పోచమ్మ, తామ మంగతాయారు, పద్మశ్రీ,కి దివ్య,కే దుర్గమ్మ, కే సామ్రాజ్యం,టి గంగా దేవి,జివివి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# టీ.నర్సాపురం,ఇతర రహదారులు బాగు చేయించండి

– ఎమ్మెల్యే రోషన్ కుమార్‌కు సామాజిక కార్యకర్త నాసర్ భాషా వినతి



**చింతలపూడి,మేజర్ న్యూస్:** చింతలపూడి నియోజకవర్గ పరిధిలోని టీ నర్సాపురం రోడ్డు, ఇతర రహదారులు బాగు చేయించండని ప్రజలతో ఎమ్మెల్యే కార్యక్రమంలో చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ కి వినతి పత్రం అందజేసిన సామాజిక కార్యకర్త యస్ డి నా సర్ పాషా. చింతలపూడి నియోజకవర్గ పరిధిలోని టీ నర్సాపురం రోడ్డు, రేచర్ల ,జీలకర్రగూడెం, లింగపాలెం, రాఘవాపురం తదితర ప్రధాన రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరుతూ గురువారం చింతలపూడి మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ప్రజలతో ఎమ్మెల్యే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ కి వినతి పత్రం అందజేసినట్లు సామాజిక కార్యకర్త యస్ డి నాసర్ పాషా విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చింతలపూడి టి నర్సాపురం ప్రధాన రహదారి నరకప్రాయ ంగా తయారైందన్నారు.

ఈ రోడ్డులో ప్రయాణించాలంటే వాహనదారులు భయపడుతున్నారని, ఈ రూట్లో బస్సులు నడపాలంటే ఆర్టీసీ డ్రైవర్లు కూడా వెనుకంజ వేస్తున్నారన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే టిప్పర్ల రాకపోకలతో రోడ్డు మరింత అధ్వానంగా తయారయ్యిందన్నారు. ఈ రోడ్డులో చిన్న కార్లు ప్రయాణం గుంతలలో ఎటు వెళ్ళాలో డ్రైవింగ్ చేసేవారికి అర్థం కాక ప్రయాణాలు రద్దు చేసుకుంటున్నారన్నారు. అదేవిధంగా టీ నర్సాపురం రోడ్డులో గుర్రా జు కుంట వద్ద చెత్త డంపింగ్ నిలిపేయాలని, ఉన్న చెత్తను పక్కకు నెట్టించాలని, చెత్త వేయకుండా చెరువు వద్ద ప్రహరీ గోడ కానీ ఫెన్సింగ్ గాని వేయాలని కోరారు. చింతలపూడి తహశీల్దార్ డియల్ ప్రమద్వర, ఆర్ అండ్ బి అధికారి సుందరం ఇతర ఉన్నత అధికారుల దృష్టికి కూడా సమస్యను తీసుకువెళ్లినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యస్ డి హెర్షాద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# సబ్సిడి రేట్లకు నిత్యావసరాలు : జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యే

**భీమవరం,మేజర్‌న్యూస్:** బహిరంగ మార్కెట్లో వంట నూనెలు, టమాటాలు, ఉల్లిపాయలు రేట్లు నియంత్రణకు ప్రభుత్వం ద్వారా సరసమైన ధరలకు అందిస్తున్న అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు గురువారం స్థానిక ఫ్లైఓవర్ వద్ద మున్సిపల్ కాంప్లెక్స్ లో చౌక ధరలకు టమాటా, వంట నూనెలు, ఉల్లిపాయలు అమ్మకాలకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన టమాటా, వంట నూనెలు, ఉల్లిపాయలు అమ్మకాల ప్రత్యేక కౌంటర్ ను భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, సివిల్ సప్లైస్, మార్కెటింగ్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ భీమవరంలో గురువారం మున్సిపల్ కాంప్లెక్స్ నందు షాపును ప్రారంభించడం జరిగింది అన్నారు.

జిల్లాలోని భీమవరం, పాలకొల్లు, నరసాపురం రైతు బజార్లలో,ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ప్రధాన కేంద్రములలో ప్రత్యేక కౌంటర్ల ద్వారా అమ్మకాలను చేపట్టినట్లు తెలిపారు. కిలో టమాట రూ.50 లు, ఉల్లిపాయలు కర్నూల్ రకం కిలో రూ.32 లు, మహారాష్ట్ర రకం కిలో రూ.47లు, పామాయిల్ 800 గ్రాములు ప్యాకెట్ రూ.119లు, సన్ఫవర్ 910 గ్రాములు ప్యాకెట్ రూ.127లు చొప్పున అమ్మకాలు చేస్తున్నట్లు వివరించారు. వినియోగదారులు ఆధార్ కార్డు లేదా రేషన్ కార్డు తీసుకువచ్చి ఒక్కొక్క కిలో చొప్పున నిర్ణీత ధర చెల్లించి పొందవచ్చునని జిల్లా కలెక్టర్ తెలిపారు.

శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ బహిరంగ మార్కెట్లో టమాటో, ఉల్లిపాయలు,వంటనూనెల ధరలు విపరీతముగా పెరిగినందున రాష్ట్ర ప్రభుత్వము వినియోగ దారులకు సరసమైన ధరలకు అందించేందుకు చర్యలు చేపట్టటం జరిగిందన్నారు..జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, భీమవరం నియోజవర్గంశాసనసభ్యులుపులపర్తి రామాంజనేయులు వినియోగ దారులకు టమాటాలు, ఆయిల్ ప్యాకెట్స్, ఉల్లిపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, సివిల్ సప్లైస్ కార్పోరేషన్ జిల్లా మేనేజర్ టి.శివరామ ప్రసాద్, డీఎస్ఓ ఎన్. సరోజ, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి సునీల్ కుమార్, భీమవరం రైతు బజార్ ఎస్టేట్ అధికారి కళ్యాణ్, భీమవరం మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి, తాహసిల్దార్ ఆర్.రాంబాబు, సివిల్ సప్లయస్ ఏఎస్ఓ ఎం.రవిశంకర్, స్థానిక ప్రజాప్రతినిధులు, వినియోగదారులు, తదితరులు పాల్గొన్నారు.



# మావుళ్లమ్మ అమ్మ వారిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్



**భీమవరం,మేజర్ న్యూస్:** దుర్గాదేవి అలంకరణలో ఉన్న మావుళ్లమ్మ అమ్మ వారిని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మేళ తాళాలతో, మంత్రోచ్ఛారణల మధ్య ఆలయ ఈవో, ప్రధాన అర్చకులు జిల్లా కలెక్టర్ ను అంతరాలయంలోనికి తోడుకొని వెళ్లారు. వేద పండితులు జిల్లా కలెక్టర్ గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం హారతులు అందజేశారు. అనంతరం ఆశీర్వచన మండపం నందు జిల్లా కలెక్టర్ ను ఆసీనులు చేసి ఆలయ ఈవో అమ్మవారి శేషవస్త్రాన్ని కప్పగా, వేద పండితులు మంత్రోచ్ఛారణాల మధ్య ఆశీర్వచనాలను అందజేశారు. ప్రసాదాలను, అమ్మవారి చిత్రపటాన్ని ఆలయ ఈవో బుద్ధ మహాలక్ష్మి నగేష్ జిల్లా కలెక్టర్ కు అందజేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజలందరూ సుఖ, సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్‌తో పాటు రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ పి.వెంకటరామిరెడ్డి దంపతులు మావుళ్లమ్మ వారిని దర్శించుకుని వేద పండితులచే ప్రత్యేక ఆశీర్వచనాలను, తీర్థప్రసాదాలను పొందారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బుద్ధ మహాలక్ష్మి నగేష్, ప్రధాన అర్చకులు మద్దిరాల మల్లికార్జున శర్మ, ఆలయ అధికారులు, సిబ్బంది, తహసిల్దార్ ఆర్.రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల నుండి 700 అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే రోషన్ కుమార్





**చింతలపూడి,మేజర్ న్యూస్:** ప్రజలతో ఎమ్మెల్యే " కార్యక్రమంలో చింతలపూడి ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఏర్పాటు చేసి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ప్రతి మండలంలో ప్రజా గ్రీవెన్స్ ప్రజల సమస్య తక్షణ పరిష్కారం చేసేలా అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. గురువారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 3.30 వరకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజల నుండి వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే. మండలంలో 700 ప్రజా అర్జీలు స్వీకరించారు. వర్షంలో కూడా ప్రజల కోసం వినతులు స్వీకరించి పరిష్కారం చేయాలనీ అధికారులను ఎమ్మెల్యే కోరారు. చింతలపూడి అభివృద్ధి కోసం పనిచేస్తున్నా. అధికారులందరు సమిష్టిగా పనిచే యండి. ప్రభుత్వానికి సహకరించండి మనం ప్రజలకు జవాబు దారిగా ఉండాలి ప్రజలకంటే మనకు ఎక్కువేమి కాదు. ప్రజల అభివృద్ధి సంక్షేమం మనకు ముఖ్యం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ రాష్ట్రం కోసం పడే కష్టం మనం చూస్తూనే ఉన్నాం మన అందరం ప్రజలకు సేవ చేయాలి.అంతే తప్ప మన స్వలాభాలకు పనిచేయకూడదు.గత ప్రభుత్వం ఈ రాష్ట్రాన్ని అధోగతిపాలు చేసిందన్నారు. నడవలేని స్థితిలో ఉన్న వారి దగ్గరికి ఎమ్మెల్యే స్వయంగా వెళ్లి వారి సమస్యలు తెలుసుకొని పరిష్కరించారు.

## దుర్గాష్టమి సందర్భంగా అమ్మవారికి బోణాలు సమర్పణ



**టి.నరసాపురం,మేజర్ న్యూస్ :** కనకదుర్గమ్మ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఎనిమిదవ రోజు అమ్మవారు దుర్గాదేవి అలంకరణలో దర్శనమిచ్చారు దుర్గాష్టమి సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం బోణాలు సమర్పించి మహా నైవేద్యం కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్ద ఎత్తున మహిళలు అమ్మవారి పూజలో పాల్గొన్నారు.ఉత్సవాలలో 9వ రోజు మహిషాసుర మర్దని అవతారం, విజయదశమి రోజు రాజరాజేశ్వరి అవతారం లో అమ్మవారిని అలంకరించనున్నారు. శనివారం విజయదశమి రోజు ప్రత్యేక పూజలు సాయంత్రం నుండి సెమీ పూజ మూల మంత్ర హోమంతో పూజలు సమా ప్తం అవుతాయి. అనంతరం ఆదివారం అమ్మవారి ఊరేగింపు, సోమవారం అఖండ అన్న సమారాధనతో శరన్నవరాత్రి మహోత్సవాలు ముగుస్తాయని ఆలయ కమిటీ తెలిపారు.

## వచ్చేనెల 6 వరకు పట్టభద్రుల ఓట్లు నమోదు అవకాశం



**నర్సాపురం,మేజర్ న్యూస్:** తూర్పు పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గంలో ఓట్ల నమోదుకు నవంబర్ ఆరో తేదీ వరకు అవకాశం ఉన్నట్లు తాసిల్దార్, అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి రాజరాజేశ్వరి తెలిపారు. 1-11-24 నాటికి మూడు సంవత్సరాల పూర్తయిన పట్టభద్రులు ఫారం 18లో దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు. డిగ్రీ ఎక్కడ పూర్తి చేసినప్పటికీ సాధారణ నివాసం ఉండే ప్రాంతంలోనే ఓటు నమోదు చేసుకోవాలని, ఓటర్ లిస్ట్ నందు పూర్వమే నమోదు చేసుకున్నప్పటికీ, మరలా నమోదు చేసుకోవాలని తెలిపారు. పూర్తి చేసిన దరఖాస్తులను తాసిల్దార్, ఎంపీడీవో, మున్సిపల్, ఎంఈఓ కార్యాలయాల్లో అందజేయాలని, ఆన్లైన్లో కూడాఓటు నమోదు చేసుకోవచ్చని రాజరాజేశ్వరి తెలిపారు.